వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

'క్రీస్తు చరిత్రలో లేడా..చరిత్రకే ఆధారమా' వాల్ పోస్టర్ ఆవిష్కరణ

నేరేడ్‌మెట్, జూలై 3: తెలంగాణ ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తుందని మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం తన కార్యాలయంలో 'క్రీస్తు చరిత్రలో లేడా..చరిత్రకే ఆధారమా' అనే వాల్ పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈనెల 8న నేరేడ్‌మెట్ స్వాగత్ ఫంక్షన్‌హాల్లో బైబిల్ ఓపెన్ యూనివర్సిటీ ఆఫ్ ఇండియా డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఉపేందర్ ఆధ్వర్యంలో మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్య లో క్రైస్తవులు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనారిటీ తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ రత్నం, సేర్ల అనీల్, బ్రదర్ రాఘవ, సునీల్‌వర్మ, బాలముని, బిషప్ దయానంద్, నవీన్ పాల్గొన్నారు.

జర్నలిస్టులు కలిసికట్టుగా పనిచేయాలి..

మల్కాజిగిరి ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం

నేరేడ్‌మెట్, జూలై 3 : జర్నలిస్టులు కలిసికట్టుగా పనిచేసి తమ సమస్యలు పరిష్కరించుకోవాలని, ఒకరికొకరు విమర్శలు చేసుకోవద్దని టీయూడబ్ల్యూజే 143 రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ అన్నారు. సోమవారం మల్కాజిగిరి ప్రెస్‌క్లబ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మల్కాజిగిరి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా జార్జి విల్సన్, జనరల్ సెక్రటరిగా బాలాజీ, కోశాధికారిగా గిరిగౌడ్, గౌరవ అధ్యక్షుడిగా మురళీకృష్ణ యాదవ్, మహేశ్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా అనబత్తుల రమేశ్, పాండు గౌడ్, కృష్ణమూర్తి, సదాచారి, సంయుక్త కార్యదర్శిగా నాయుడు, సువర్ణ, వినోద్, ప్రచార కార్యదర్శిగా శివకుమార్, కమిటీ సభ్యులుగా ప్రశాంత్, మనోజ్, నరేశ్, ప్రియాంక, బాలరాజు గౌడ్, సాయికిరణ్, నాగరాజు, రమేశ్‌గౌడ్, సహదేవ్, ముఖ్య సలహాదారులుగా తేజ, హరి కృష్ణ యాదవ్, అమరేశ్, అక్కల రాజు, యాదగిరి, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. సర్కిల్ పరిధిలో పనిచేసే ప్రతి ఒక్క జర్నలిస్టు ఆరోగ్య భద్రత, ఇండ్ల పట్టాలు, పిల్లల విద్య తదితర విషయాలపై తోడ్పాటును అందించేదుకు కృషి చేస్తామని తెలిపారు.

బాక్స్ డ్రైన్‌లతోనే వరదముంపు నివారణ

ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్, షిర్డీనగర్ కాలనీలో బాక్స్‌డ్రైన్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే హన్మంతరావు

మల్కాజిగిరి, జూలై 3: బాక్స్ డ్రైన్‌లతో వరదముంపు నివారణ సాధ్యమవుతుందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. ఈస్ట్ ఆనంద్‌బాగ్ షిర్డీనగర్ కాలనీలో చేపట్టిన బాక్స్‌డ్రైన్ నిర్మాణ పనులను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రూ.2వేల కోట్లతో నెరవేరుస్తున్నామని అన్నారు. బాక్స్ డ్రైన్ నిర్మాణాలతో వరదముంపును నివారిస్తామని అన్నారు. గత కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో మల్కాజిగిరి సర్కిల్‌లో కాలనీలు వరదముంపునకు గురయ్యేవని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వరదముంపు నివారణ కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి..అమలుపరుస్తున్నామని అన్నారు. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని రామకృష్ణాపురం, సఫిల్‌గూడ, బండ చెరువుల నుంచి వచ్చే వరద నీటి ప్రవాహాన్ని దాదాపు రూ.10కోట్లతో బాక్స్ డ్రైన్‌లతో మళ్లిస్తున్నామని అన్నారు. నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయని అన్నారు. అవసరమైన కాలనీలను గుర్తించి బాక్స్ డ్రైన్ పనులు చేపడుతామని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను త్వరితగతిన పూర్తి చేస్తున్నామని అన్నారు. గతంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ఇచ్చిన హామీలను అమలుపరుస్తున్నామని అన్నారు. కౌకూర్ భరత్ నగర్‌లోని ప్రజల దాహార్తిని తీర్చడానికి నల్లా కనెక్షన్‌లు ఇస్తున్నామని అన్నారు. మరికొన్ని నల్లా కనెక్షన్‌ల కోసం పైపులైన్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. అభివృద్ధి పనులు జరుగుతున్న కాలనీల్లో ప్రజలు అధికారులకు సహకరించడం హర్షణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ లక్ష్మణ్, డీఈ లౌక్య, ఏఈ శ్రీకాంత్, కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్, అధికార ప్రతినిధి జీఎన్‌వీ సతీష్‌కుమార్, మీడియా కన్వీనర్ గుండా నిరంజన్, బద్దం పరశురాంరెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రజినీకాంత్, సత్యనారాయణ, సంపత్‌రావు, సంతోష్‌రాందాస్, కిషోర్, మోహన్‌రెడ్డి, సూరి, సుధాకర్, సంజయ్, బాలకృష్ణ గుప్తా , తదితరులు పాల్గొన్నారు.

డిఫెన్స్‌కాలనీలో అన్నదానం..

నేరేడ్‌మెట్, జూలై 3 : పేదల ఆకలి తీర్చడం, ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయడం గొప్ప పుణ్యకార్యమని లయన్స్‌క్లబ్ ఆఫ్ హైద రాబాద్ సభ్యులు జగన్నాథం, శివయ్య అన్నారు. సోమవారం డిఫెన్స్‌కాలనీలో హంగర్ రిలీఫ్ కార్యక్రమంలో భాగంగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజ లకు సేవ చేసే అవకాశం కలగడం భగవంతుడు ఇచ్చే గొప్ప వరమని అన్నారు. లయన్స్ క్లబ్ మెంబర్లు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం..

కార్పొరేటర్ శాంతికి వినతిపత్రం అందజేస్తున్న స్థానికులు

మల్కాజిగిరి, జూలై 3: ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం రాంనగర్ కాలనీలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానికులు ఆమెకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. సీసీ రోడ్లు, డ్రైనేజీ ఏర్పాటు చేస్తామని అన్నారు. అధికారులతో సర్వే చేయించి .. నిధులు మంజూరైన వెంటనే పనులను ప్రారంభిస్తామని అన్నారు. విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు రాకుండా కొత్తగా ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు శిథిలావస్థకు చేరిన స్తంభాలను తొలగించి కొత్తవాటిని ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ రామారావు, వాటర్ వర్క్స్ ఆఫీసర్ శేఖర్, కవిత, ఉదయ్, ప్రవీణ్, నాగేశ్వరరావు, అరవింద్, వాణి, శ్రీ ను, సాయిలక్ష్మి, ప్రసన్న, రేణుక పాల్గొన్నారు.

ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ వార్డు ఆఫీస్‌లో వివరాలు తెలుసుకుంటున్న జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి

ప్రజల ముంగిటకు ప్రభుత్వ సేవలు..

జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి

మల్కాజిగిరి, జూన్ 3: ప్రజల ముంగిటకు ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉన్నాయని సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం ఈస్ట్ ఆనంద్‌బాగ్‌లోని వార్డు ఆఫీస్‌ను జేసీ తనిఖీచేసి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ.. అన్‌లైన్, యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను నమోదుచేసి పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీ రాజు, ఈఈ లక్ష్మణ్, ఏసీపీ గజానంద్, డీఈ లౌక్య, సెక్షన్ ఆఫీసర్ దయానంద్, ఏంఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు, ఏఈ శ్రీకాంత్, కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

CAUTION NOTICE

Under the instructions of my client Sri B. Vishwanath S/o. Late B. Rangaiah, R/o.Villa No. 294, Palm Meadows, Kompally, R.R. District. The public in general is hereby warned that, there was a Development Agreement between B. Vishwanath, my client and M/s. Vaarija Projects, rep. by its Managing Partner Kota Srinivas for Development of Residential Complex in 1000 Sq. Yards in which my clients owns 222 Sq.Yards, situated in Sy.No.844/16/ అ of Malkajgiri dated 02-09-2020. As the Developer has violated terms and conditions of Development Agreement by not constructing anything on the Plot, the agreement dated 02-09-2020 has been cancelled. If anybody dealing with the Developer M/s. Vaarija Projects and with its officials pertaining to the Plot above mentioned, the same will not be binding on my client. If any loan has been raised by Schedule or unscheduled bank or through any private finance by the Plot Developer, the same will not be binding on my client.

M/S.NANDKUMAR KULKARNI
MRS. DHANASHRI KULKARNI
Advocates,
Flat No.302, Royal Residency,
Tilaknagar, Hyderabad - 500 044,
Cell # 9348015458, 9959881858

ఆనంద్‌బాగ్‌లోని సాయిబాబా దేవాలయలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

మల్కాజిగిరి దేవాలయం వద్ద అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి..

గురు పౌర్ణమి .. ప్రత్యేక పూజలు

మల్కాజిగిరి, జూలై 3: గురు పౌర్ణమిని పురస్కరించుకుని సోమవారం సాయిబాబా దేవాలయాలు కిటకిటలాడాయి. భక్తులు ఉదయమే ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్కాజిగిరి, అల్వాల్ సర్కిళ్ల పరిధిలోని సాయిబాబా దేవాల యాల్లో ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కార్పొటర్లు ప్రేమ్‌కుమార్, సునీతారాయుయాదవ్, శాంతిశ్రీనివాస్ రెడ్డి, సబితాకిశోర్, జితేంద్రనాథ్, మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్, తదితరులు పూజలు నిర్వహించారు. పూజల్లో బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి సతీష్‌కుమార్, మీడియా కన్వీనర్ గుండా నిరంజన్, పరశురాంరెడ్డి, పిట్ల శ్రీనివాస్, సంతోష్‌రాందాస్, సూరి, సుధాకర్, బాలకృష్ణగుప్తా, సత్యపండిత్, రాంబాబు, మధుసూదన్‌రావు, లలితాకుమారి, అనురాధ, శారద, విజయలక్ష్మి, అర్చన, సునీత, బేబమ్మ, అనిల్‌కిశోర్, కవిత, వేణు, శరత్‌చంద్ర , తదితరులు పాల్గొన్నారు.